ఆదివారం

20-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 488 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## ఒక్కరోజే 20కి పైగా విమానాలకు
# బాంబు బెదిరింపులు

### అధికారుల విస్తృత తనిఖీలు

ముందడుగు జాతీయం:

దేశంలో విమానయాన సంస్థలకు బాంబు బెదిరింపులు రావడం మామూలైపోయింది. తాజాగా శనివారం తెల్లవారుజామున 20కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగోకు చెందిన ఐదు, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐదు, విస్తారాకు చెందిన మూడు విమానాలతో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ నుంచి లండన్ బయల్దేరిన విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారిమళ్లించారు.

మిగతా 2లో

## తెలంగాణలో గ్రూప్1 పరీక్షకు
# పటిష్ట బందోబస్తు

### ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారంగా చర్యలు
### తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడి



ముందడుగు తెలంగాణ:

తెలంగాణలో జరగబోయే గ్రూప్ 1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు.

మిగతా 2లో



రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి

### కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం

మిగతా 2లో




### రికార్డు సృష్టించబోతున్న చెన్నై మెట్రో

మిగతా 2లో



### పెట్రోల్‌తో ఇంటర్ విద్యార్థినీపై దాడి

మిగతా 3లో



### విశ్వక్‌సేన్‌తో కృతిశెట్టి ఆటపాట..

మిగతా 4లో

## నాకు 3-4 నెలల సమయం ఇవ్వండి

### ఇప్పటికే పలు డిమాండ్లు నేరవేర్చాం
### ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందన

ముందడుగు పశ్చిమబెంగాల్:



పశ్చిమ బెంగాల్ కోల్‌కతా ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ వల్లనే
# హరీశ్‌రావుకు మంత్రి పదవి

- కేసీఆర్ కుటుంబానిది దోపిడీ చరిత్ర
- పదవులను త్యాగం చేసిన ఘనగ సోనియా, రాహుల్‌ది
- రాజీవ్ సద్భావనా యాత్రలో రేవంత్‌రెడ్డి



ముందడుగు హైదరాబాద్:

కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు

మిగతా 2లో

ముందడుగు
ఆదివారం, 20-10-2024, హైదరాబాద్

## ఒక్కరోజే 20కి పైగా విమానాలకు
# బాంబు బెదిరింపులు

(మొదటిపేజీ తరువాయి)

ఇక, పారిస్‌హాంకాంగ్, ఢిల్లీపారిస్ విస్తారా విమానాలకు కూడా ఈ తరహా బెదిరింపులు రాగా.. వాటిని అత్యవసరంగా దించేశారు.
ముంబయి ఇస్తాంబుల్, ఢిల్లీఇస్తాంబుల్, జోధ్‌పుర్‌ఢిల్లీ, హైదరాబాద్‌చండీగఢ్, జెడ్డాముంబయి ఇండిగో విమానాలకు ఈ ఉదయం బెదిరింపులు వచ్చాయి. వీటిల్లో కొన్నింటిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మరికొన్నింటి టేకాఫ్‌ను ఆపేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ పరిణామాలపై ఇండిగో స్పందించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యధిక ప్రాధాన్యం అని, దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

## తెలంగాణలో గ్రూప్1 పరీక్షకు
# పటిష్ట బందోబస్తు

(మొదటిపేజీ తరువాయి)

సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

# నాకు 34 నెలల సమయం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 34 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు.
జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీ కర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల వేదిక వద్దకు శనివారం చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ వెళ్లారు.

## రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి
# కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం

ముందడుగు జాతీయం:

కేంద్ర రైల్వే శాఖ సిబ్బంది కొరతను అధిగమించేందుకు దేశవ్యాప్తంగా పలు జోన్లలో 25వేల ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించింది. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

ఈ కొత్త నిబంధన కింద.. సూపర్‌వైజర్ల నుంచి ట్రాక్‌మెన్ వరకు పలు ఉద్యోగాలకు రైల్వే నుంచి రిటైర్ అయిన ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.



65 ఏళ్ల లోపు వారు మాత్రమే ఇందుకు అర్హులని చెప్పినట్లు సమాచారం. రెండేళ్ల పదవీకాలానికి గానూ వీరిని నియమించుకోనున్నారు. అవసరమైతే పదవీకాలాన్ని పొడిగించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం, ఇప్పటికే అన్ని జోనల్ రైల్వే జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. రిటైర్డ్ ఉద్యోగులు గత ఐదేళ్ల మెడికల్ ఫిట్‌నెస్‌తో పాటు, పదవీ విరమణకు ముందు ఉద్యోగంలో ఉన్నప్పుడు వారి పనితీరును పరిశీలించి ఈ నియామకాలు చేపట్టనున్నారు. గతంలో విజిలెన్స్, లేదా డిపార్ట్‌మెంట్ చర్యలను ఎదుర్కొన్న వారు దరఖాస్తులకు అనర్హులని తేల్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఒక్క వాయవ్య రైల్వే జోన్‌లోనే 10వేలకు పైగా ఖాళీలు ఉన్నాయి. మిగతా జోన్లలోనూ పెద్ద ఎత్తున సిబ్బంది అవసరం ఉందని రైల్వే శాఖ వర్గాలు వెల్లడించాయి.

# రికార్డు సృష్టించబోతున్న చెన్నై మెట్రో

## సిద్ధమైన డ్రైవర్ లెస్ మెట్రో ట్రైన్స్.. చెన్నైకి రానున్న 36 డ్రైవర్ లెస్ ట్రైన్లు

ముందడుగు చెన్నై:

చెన్నై మెట్రోలో డ్రైవర్ లేకుండా నడిచే ట్రైన్లు రాబోతున్నాయి. చెన్నై మెట్రో రికార్డు క్రియేట్ చేయబోతుంది. త్వరలోనే చెన్నై మెట్రోలో డ్రైవర్ లెస్ ట్రైన్లు పట్టాలెక్కబోతున్నాయి. ఈ డ్రైవర్ లెస్ ట్రైన్లను మెట్రోపోలిస్ అని పిలుస్తారు. మొత్తం 36 డ్రైవర్ లెస్ ట్రైన్లు త్వరలోనే చెన్నైకి చేరనున్నాయి. ఈ ట్రైన్లను ఫ్రెంచ్ రైళ్ల తయారీ దారు సంస్థ అల్‌స్టన్ తయారుచేస్తుంది. డ్రైవర్ లేకుండా నడిచే ఈ ట్రైన్లు కేవలం రెండేసీ బోగీలను మాత్రమే కలిగి ఉంటాయి. రండి ఈ ట్రైన్లు ఎక్కడ ప్రయాణిస్తారో, వాటి ప్రత్యేకతలేంటో తెలుసుకుందాం. చెన్నై మెట్రోలో త్వరలో ప్రారంభం కానున్న డ్రైవర్ లెస్ ట్రైన్స్ చెన్నైలోని పూనమెల్లి బైపాస్ నుంచి లైట్ హౌజ్ వరకు నడుస్తాయి. ఈ ట్రైన్లు మొత్తం 26 కిలోమీటర్లు క్యారిడార్‌లో నడవనున్నాయి.



ఈ ట్రైన్లకు డ్రైవర్ ఉండదు కదా. మరి ఎలా నడుస్తాయి అన్న సందేహం మీకు కలుగొచ్చు. డ్రైవర్ లెస్ ట్రైన్లు ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్ సిస్టమ్ తో నడుస్తాయని తయారీ సంస్థ ఆల్ స్టన్ ప్రతినిధులు తెలిపారు. ఈ ట్రైన్స్ పూర్తిగా డ్రైవర్ సహాయం లేకుండానే నడుస్తాయి. డ్రైవర్ లేకుండా నడిచే విధంగా టెక్నాలజీని వినియోగించినట్లు తయారీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి

(మొదటిపేజీ తరువాయి)

అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని అన్నారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు. ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం. కానీ 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్‌ది.



ముందడుగు
ఆదివారం, 20-10-2024, హైదరాబాద్

## కిమ్ భూభాగంలో దక్షిణకొరియా డ్రోన్

### ఫోటో విడుదల చేసిన ఆ దేశ మీడియా



ముందడుగు జాతీయం:

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య వైరం నానాటికీ తీవ్రతరమవుతూనే ఉంది. ఈ ◌మంలో తాజాగా దక్షిణ కొరియాకు చెందిన ఓ డ్రోన్ తమ భూభాగంలో కనిపించిదని కిమ్ సర్కారు పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆ దేశ అధికారిక మీడియా విడుదల చేసింది. రాజధాని పాంగ్యాంగ్‌లో జరిపిన సాధారణ సోదాల్లో దక్షిణ కొరియాకు చెందిన డ్రోన్‌ను కనుగొన్నట్లు కిమ్ సర్కారు పేర్కొంది. ఈ నెలలో మూడు సార్లు దక్షిణ కొరియా ఇలాంటి డ్రోన్‌లతో ప్రచార కరపత్రాలను వదిలినట్లు ఆరోపించింది. అదేవిధంగా తమ భూభాగంలో కనిపించిన డ్రోన్ గత నెల దక్షిణ కొరియా సైనిక కవాతులో కనిపించిన రకమేనని ఉ.కొరియా మిలిటరీ, స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్ధారించాయి. మరోవైపు డ్రోన్‌లను ఉపయోగించి తమ భూభాగంలో కరపత్రాలు వదలడాన్ని ఉత్తర కొరియా మంత్రిత్వశాఖ తీవ్రంగా పరిగణించింది. మరోసారి తమ గగన తలంలో శత్రు దేశం డ్రోన్‌లు ఎగిరినా, సరిహద్దుల్లో నిబంధనలు ఉల్లఘించినా యుద్ధ ప్రకటనగా పరిగణిస్తామని హెచ్చరించింది. ప్రతీకార దాడులు సైతం తీవ్ర తరంగా ఉంటాయని వ్యాఖ్యానించింది.

## పెట్రోల్‌తో ఇంటర్ విద్యార్థినీపై దాడి

### విద్యార్థినిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలింపు

### నిందితుడిని అరెస్ట్ చేయాలని చంద్రబాబు ఆదేశం

ముందడుగు కడప:

కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిని రోడ్డు పక్కనే చెట్లలోకి తీసుకెళ్లిన విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని స్థానికులు కడప రిమ్స్‌కు తరలించారు. ఘటనపై బద్వేలు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమ పేరుతో 8వ తరగతి నుంచే విఘ్నేశ్ .. తమకు కుమార్తెను వేధిస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. అతనికి వివాహమైనా వేధింపులు ఆపలేదని, ఇవాళ పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. గాయపడిన ఇంటర్ విద్యార్థినికి కడప రిమ్స్‌లో చికిత్స కొనసాగుతోంది. 80శాతం



గాయాలయ్యాయి. నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలతో గాలింపు చేపట్టాం" అని కడప ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు.

**నిందితుడిని అరెస్టు చేయండి: చంద్రబాబు**

ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడారు.

ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ సీఎస్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు

### ఆర్టీఐ యాక్ట్‌పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్

ముందడుగు, హైదరాబాద్:




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమాచారహక్కు చట్టంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. అధికారంలోకి పది నెలలు కావస్తున్న ముఖ్యమంత్రి, మంత్రుల దేశ, విదేశీ పర్యటనలు, ప్రజాపాలన ఫిర్యాదులు, పరిష్కారాలు, ఇతర అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి సమాచారహక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసిన కనీస స్పందన లేదు. అప్పీలు చేసిన పట్టించుకునే వారు లేరు. రెండవ అప్పీలు చేద్దామంటే సమాచార హక్కు చట్టం కమిషనర్లు లేరని తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు మెయిల్, లేఖ ద్వారా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. జవాబుదారీతనం, పారదర్శకత పాలన అందిస్తామని చెపుతున్న ప్రభుత్వం అడిగిన సమాచారానికి మాత్రం సమాధానం ఇవ్వడం లేదని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యదర్శి కొన్నె దేవేందర్, జాతీయ కార్యవర్గసభ్యులు కొమటి రమేష్‌బాబు, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాశ్, బత్తిని రాజేశ్. అంజుకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం లేని అబ్బాయిలు కావాలంటూ ర్యాలీ

### రోడ్డెక్కి ఆందోళన చేసిన ఇండోర్ అమ్మాయిలు!




ముందడుగు మధ్యప్రదేశ్:

అబ్బాయిలు గడ్డంతోనే బాగుంటారనే ప్రచారం ఉంది. అమ్మాయిలు కూడా గడ్డం ఉన్న అబ్బాయిలనే ఎక్కువ ఇష్టపడుతారని చెబుతుంటారు. కానీ క్లీన్ షేవ్‌తో ఉండే అబ్బాయిలను ఇష్టపడే అమ్మాయిలు కూడా లేకపోలేదు!! దీనికి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ అమ్మాయిలే నిదర్శనం.. తమకు గడ్డంతో ఉన్న అబ్బాయిలు ఏ మాత్రం వద్దని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

ఇండోర్‌లో కొంతమంది అమ్మాయిలు కృత్రిమ గడ్డం పెట్టుకుని.. ప్లకార్డులు పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. గడ్డం గీసుకునే అబ్బాయిలే కావాలంటూ నిరసన తెలిపారు. నో క్లీన్ షేవ్.. నో లవ్.. బియర్డ్ హటావో గర్ల్‌ఫ్రెండ్ భూల్‌జావో ( గడ్డాన్ని వదులుకో.. లేదా గర్ల్‌ఫ్రెండ్‌ను వదులుకో), బియర్డ్ హటావో ప్యార్ బచావో( గడ్డం తీసేయండి.. ప్రేమను కాపాడుకోండి) అంటూ నినాదాలతో అమ్మాయిలు ప్లకార్డులు పట్టుకుని ఇండోర్ వీధుల్లో ర్యాలీ తీశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

ముందడుగు
ఆదివారం, 20-10-2024, హైదరాబాద్

## అభిమానుల్లో కోలాహలాన్ని కలిగించిన

# గ్యాంగ్ లీడర్ రియా చక్రవర్తి!




**ముందడుగు హైదరాబాద్:**

ఎంటీవీ రోడీస్ డబుల్ క్రాస్ ఆడిషన్స్ హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇది 20వ సీజన్ ఎపిక్ ప్రయాణానికి నాంది పలికింది. రెండు దశాబ్దాల థ్రిల్లింగ్ ఛాలెంజ్‌లు, మరపురాని క్షణాలను వేడుకగా ఆచరించుకుంటోంది. ఈ కార్యక్రమానికి రణ్‌విజయ్ హోస్ట్‌గా, గ్యాంగ్ లీడర్స్ ప్రిన్స్, నేహా, రియాలతో పాటు సరికొత్తగా వీరితో చేరిన ఎల్విష్‌తో అభిమానులలో ఉత్సాహాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లింది.

గ్యాంగ్ లీడర్ రియా చక్రవర్తి గత సీజన్‌లో అరంగేట్రం చేసిన గ్యాంగ్ లీడర్‌గా అలరించి, ప్రేక్షకుల నుంచి చక్కని ఆదరణను అందుకున్నారు. ఎంటీవీ రోడీస్ డబుల్ క్రాస్‌కు ప్రచారం చేసేందుకు తన పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు ఆమె చేరుకున్నారు. అభిమానులను ఉత్సాహంగా, చురుకుగా ఉంచుతూ సందడి చేసింది. ఐకానిక్ చార్ మినార్ మార్కెట్‌లో భోజనం చేస్తూ, వీధుల్లో నడుస్తూ, మాట్లాడుతూ రియా హైదరాబాద్ సంస్కృతికి ముగ్ధురాలైంది. హైదరాబాద్ సందర్శన అభిమానుల ప్రేమ, సంస్కృతి మరియు ప్రతి ఒక్కరినీ మాట్లాడుకునేలా చేసిన హైఎనర్జీని అందిస్తూ సందడి చేసింది!

## యువతులతో అసభ్యకర డ్యాన్సులు..

### బంజారాహిల్స్‌లోని పబ్‌పై పోలీసుల దాడి



**ముందడుగు, హైదరాబాద్:**

యువతను గబ్బు పట్టిస్తున్న పబ్బులు (Pub) కస్టమర్లను ఆకర్షించేందుకు వక్రమార్గాలను అనుసరిస్తున్నాయి. యువతులతో అసభ్యకరమైన డ్యాన్సులు వేయిస్తూ తమ పబ్బుకు ఒక్కసారి వచ్చినవారిని మళ్లీ వచ్చేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రోడ్ నంబర్ 4లోని టాస్ పబ్బులో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహకులు యువతులతో అసభ్యకర నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో 100 మంది పురుషులు, 42 మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# విశ్వక్‌సేన్‌తో కృతిశెట్టి ఆటపాట..

మంగళూరు సోయగం కృతిశెట్టికి అవకాశాలైతే వస్తున్నాయి కానీ.. ఆశించిన స్థాయిలో విజయాలు మాత్రం దక్కడం లేదు. ఏడాదికాలంగా తెలుగు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్న ఈ అమ్మడు ఇక్కడ భారీ అవకాశం కోసం ఎదురుచూస్తున్నది. తాజా సమాచారం ప్రకారం కృతిశెట్టి టాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. యువ హీరో విశ్వక్‌సేన్‌తో జోడీ కట్టబోతున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో విశ్వక్‌సేన్ ఓ చిత్రాన్ని చేయబోతున్నాడు. 'వీఎస్ 14' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా తాలూకు అనౌన్స్‌మెంట్ ఆగస్ట్‌లో వెలువడింది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో కృతిశెట్టిని కథానాయికగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, త్వరలో మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తుందని చెబుతున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారని నాన్‌స్టాప్ వినోదంతో ఆకట్టుకుంటుందని మేకర్స్ అంటున్నారు. ప్రస్తుతం కృతిశెట్టి తమిళంలో మూడు చిత్రాలతో బిజీగా ఉంది.